



జ్ఞాన యోగం


విచారణ

తత్త్వ త్రయము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120002089

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.




రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

జై శ్రీమన్నారాయణ!



పిళ్లైలోకాచార్యులవారు సాయించిన

తత్త్వత్రయము

లోకాచార్యాయ గురవే కృష్ణ పాదస్యసూనవే
సంసారభోగిసందష్టజీవజీవాతవే నమః

పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ
జీయరుస్వామివారు అనుగ్రహించిన

తెలుగు అనువాదముతో

ప్రకాశకులు

జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్

సీతానగరం - 522 501
గుంటూరుజిల్లా, ఆం.ప్ర.,
☎ : 0866-426929.
E-mail : jethyd@hd1.vsnl.net.in

శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యో నమః

మంగళాశాసనములు

సత్సంప్రదాయ ప్రచారంకోసం సనాతన ధర్మపరిరక్షణం కోసం మహోద్యమం చేపట్టి దాన్ని శాఖోపశాఖలుగా విస్తరింపచేసి దాని ఫలాలను జనావళికి అందేట్లు చేయటానికి తమ జీవిత సర్వస్వాన్నీ సమగ్రంగా సమర్థంగా సంతోషంగా సమర్పించిన ప్రాతస్మరణీయులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామివారు.

శిక్షాశిబిరాలు, ఉపన్యాసగోష్ఠులు, శ్రీరామక్రతువులు, స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞాలు, బ్రహ్మయజ్ఞాలు, సహస్రకుండ లక్ష్మీనారాయణక్రతువులు, గ్రంథ ప్రకటనాలు, పత్రికాప్రకాశనం ఇట్లా ఎన్నో విధాల ఆసేతుశీతనగం సత్సంప్రదాయం వ్యాపించటానికి అపూర్వమైన అద్భుతమైన కృషిని కావించినారు శ్రీవారు.

1947లోనే భక్తినివేదన పత్రికను ప్రారంభించి తాము వ్రాసి,పండితుల చేత వ్రాయించి సంప్రదాయానికి పుష్టిని చేకూర్చినారు.

సత్సంప్రదాయం సాధారణ జనావళికి అందుబాటుకు రావాలన్నది శ్రీవారి సదాశయం. మన గ్రంథాలన్నీ చాలా వరకూ సంస్కృతంలో, తమిళంలో ఉన్నాయి. అవి తెలుగువారికి లభించాలి. అందుకోసం తామే చాలా సత్సంప్రదాయ రహస్య గ్రంథాలకు ఆంధ్రానువాదాలు వ్రాసి భక్తినివేదనకు అనుబంధాలుగా ప్రకటించేవారు.

శ్రీ పిళ్ళలోకాచార్యస్వామి అనుగ్రహించిన తమిళభాషలోని తత్త్వత్రయ గ్రంథానికి శ్రీస్వామివారు వ్రాసి భక్తినివేదన అనుబంధంగా ప్రకటించిన ఆంధ్రానువాదాన్ని భక్తినివేదన సంపాదకులు శ్రీవారి తిరునక్షత్రోత్సవ సందర్భంగా పునర్ముద్రణం కావిస్తే జిజ్ఞాసువులకుపకారకంగా ఉంటుందని మాకు సూచించగానే 'మంచిది' అన్నాం.

శ్రీరామానుజవాణివారు గ్రంథాన్ని చక్కగా ముద్రించినారు.

శ్రీశ్రీశ్రీ పెద్దస్వామివారు రచించిన మిగిలిన గ్రంథాలను కూడా ప్రకటిస్తే బాగుంటుందనుకొంటున్నాం.

జిజ్ఞాసువులకు ఈ గ్రంథం ద్వారా సత్ సంప్రదాయ స్వరూపం చక్కగా తెలుస్తుందని విశ్వసిస్తున్నాం.

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే రామానుజాయ నమః
అస్మద్గురుభ్యో నమః
శ్రీమల్లోకగురవే నమః
పిళ్లైలోకాచార్యులవారు సాయించిన

తత్త్వత్రయము

లోకాచార్యాయ గురవే కృష్ణపాదస్యసూనవే ।
సంసారభోగి సందష్ట జీవ జీవాతవే నమః ॥

చిత్రకరణము

ద్రావిడము	ఆంధ్రము
1) ముముక్షువాన చేతననుక్కు మోక్ష ముణ్డావెహ్బాతు, తత్త్వత్రయజ్ఞాన ముణ్డాకవేణుమ్.	1) ముముక్షువైన చేతనునకు మోక్షము సిద్ధించుటకు తత్త్వత్రయ జ్ఞానముండ వలయును.
2) తత్త్వత్రయమావతు - చిత్తుమ్, అచిత్తుమ్, ఈశ్వరనుమ్.	2) తత్త్వత్రయ మనగా :- చిత్- అచిత్- ఈశ్వరుడున్ను.
3) చిత్తెన్గిఅతు - ఆత్మావై.	3) ఆత్మను 'చిత్' అని అందురు.
4) ఆత్మస్వరూపమ్, "శెన్రు శెన్రు పరమ్బర మాయ్" ఎన్గిఅపడియే దేహేంద్రియ మనః ప్రాణ బుద్ధి విలక్షణమాయ్, అజడమాయ్, ఆనన్దరూపమాయ్, నిత్యమాయ్, అణువాయ్, అవ్యక్తమాయ్, అచిన్త్యమాయ్, నిరవయవమాయ్, నిర్వికారమాయ్, జ్ఞానాశ్రయమాయ్, ఈశ్వరనుక్కు నియమ్యమాయ్, ధార్యమాయ్,	4) 'చిత్' యొక్క స్వరూపము - "శెన్రు శెన్రు పరంపరమాయ్" అను .... పాశురమున తెలిపినటుల, దేహము, ఇంద్రియములు - మనస్సు - ప్రాణము - బుద్ధి వీటన్నిటి కంటెను విలక్షణమై, అజడమై, అచింత్యమై నిరవయవమై, నిర్వికారమై, జ్ఞానము నకాశ్రయమై, ఈశ్వరునకు నియామ్యమై, ధార్యమై శేషభూతమై

ద్రావిడము	ఆంధ్రము
5) ఆత్మస్వరూపమ్ దేహాది విలక్షణ మానపడి యెన్నెన్నిల్.	5) ఆత్మ స్వరూపము దేహాదులకంటెను విలక్షణమైన దెటుల ననగా -
6) దేహాదికళ్ 'ఎన్నుడైయ దేహాదికళ్' ఎన్ను ఆత్మావిల్ వేఱు పట్టుతోత్తుకై యాలుమ్, "ఇదం" ఎన్ను తోత్తుకై యాలుమ్, ఆత్మా "నాన్" ఎన్ను తోత్తుకై యాలుమ్ ఇవై యొరుక్కాల్ తోత్తి యొరుక్కాల్ తోత్తా మైయాలుమ్, ఆత్మా ఎప్పోతుం తోత్తు కైయాలుమ్, ఇవై వలవాకై యాలుమ్, ఆత్మా ఒరువనాకైయాలుమ్, ఆత్మా ఇవత్తిల్ విలక్షణ నెన్ను కొళ్ళవేణుమ్.	6) దేహాదులు "నాయొక్క దేహాదులు" అని ఆత్మకంటె భిన్నములుగా తోచుట వలనను "ఇది" అని తోచుట వలనను, ఆత్మ "నేను" అని స్ఫురించుటవలనను, దేహాదులు ఒకప్పుడు ఉండి, మరొకప్పుడు ఉండకపోవుట వలనను, ఆత్మ ఎప్పుడును కూడ స్ఫురించునదై యుండుటవలనను, దేహాదులు అనేకములగుట వలనను - ఆత్మ ఒక్కటే యగుట వలనను, ఆత్మ దేహాదుల కంటెను విలక్షణమైనదని, గ్రహించవలయును.
7) ఇన్దయుక్తికళుక్కు క్కణ్ణక్రి వుణ్డే యాకిలుమ్, శాస్త్రబలత్తాలే ఆత్మా దేహాది విలక్షణనాకక్కడవన్.	7) ఈయుక్తులకు అపవాదములున్నను, శాస్త్ర బలముచే ఆత్మ దేహాదులకంటె విలక్షణమైనదిగ తెలుసుకొనబడు చున్నది.
8) అజడమాకై యావతు - జ్ఞానత్తై యొక్రియవుం తానే తోత్తుకై.	8) అజడమైన దనగా - జ్ఞాననిరపేక్షమై స్వయముగా స్ఫురించుట.
9) ఆనన్దరూపమాకై యావతు సుఖ రూపమా యిరుక్కై.	9) ఆనంద రూపమైన దనగా - సుఖ రూపమైనదై యుండుట.
10) ఉణర్న్దవన్ 'సుఖమాక వుఱజ్గినే' నెన్గైయాలే సుఖరూపమాకక్కడవతు.	10) సుషుప్తి స్థితి నుండి నిద్ర మేల్కొనిన వాడు 'సుఖముగా నిద్రించితిని' అని అనుటచే ఇది సుఖరూపమైనదగు చున్నది.
11) నిత్యమాకైయావతు-ఎప్పోతు ముణ్డాకై.	11) నిత్యమైనదనగా - ఎల్లప్పుడు నుండుట.

ద్రావిడము	ఆంధ్రము
12) ఎప్పోతుముణ్డాకిల్, జన్మమరణఙ్గళుణ్డా కిఱపడి యెన్నెన్నిల్, జన్మమావతు దేహసంబన్ధమ్, మరణమావతు - దేహవియోగమ్.	12) ఎల్లప్పుడు నుండునదైనచో జన్మమరణము లెటుల కలుగుచున్నవి యనగా, జన్మమనగా దేహముతో సంబంధము, మరణమనగా దేహముతో వియోగము.
13) అణువానపడియెన్నెన్నిల్.	13) అణువైన దనుట యెటుల ననగా -
14) హృదయప్రదేశత్తిల్ నిన్ఱు ముత్క్రమిత్తు ప్పోవతు వరువతా మెన్ఱు, శాస్త్రమ్ శొల్లుకై యాలే, ఆత్మా అణువాకక్కడవతు.	14) హృదయ ప్రదేశమునుండి, ఉత్క్రమించి పోవును, మరల వచ్చును, అని శాస్త్రము తెలుపు చుండుటచే ఆత్మ అణువని తెలియుచున్నది.
15) అణువాయ్ హృదయత్తళవిలేనిఱ్కుమాకిల్ శరీరమెఙ్గు మొక్క సుఖదుఃఖఙ్కళై భుజిక్కుఱ పడి యెన్నెన్నిల్.	15) అణువై హృదయమునందు మాత్రమే నిలిచి యుండినచో శరీరమందంతటను సుఖదుఃఖముల ననుభవించుట యెటుల పొసగుననగా
16) మణిద్యుమణిదీపాదికళోరిడత్తిలే యిరుక్క, ప్రభై ఎఙ్గు మొక్క వ్యాపిక్కు మాప్పోలే జ్ఞాన మెఙ్గు మొక్క వ్యాపిక్కై యాలే యవత్తై భుజిక్కత్తట్టిల్లై.	16) మణిగాని, సూర్యుడుగాని, దీపాదులు గాని ఒకేచోటు నందుండగ వాని కాంతి అంతటను వ్యాపించు నటులనే జ్ఞానము అంతటను వ్యాపించుట ద్వారా సుఖదుఃఖాదులనన్నిటి ననుభవించుటలో ఆటంక మేమియు లేదు.
17) ఒరువ నేకకాలత్తిలే యనేక దేహఙ్గళై పరిగ్రహిక్కుఱతుమ్ జ్ఞానవ్యాప్తియాలే.	17) ఒకే వ్యక్తి ఏకకాలములో అనేక దేహములను పరిగ్రహించుటయు కూడ జ్ఞానవ్యాప్తి చేతనే.

ద్రావిడము		ఆంధ్రము
18) అవ్యక్తమాక్కైయావతు - ఘట పటాదికళై గ్రహిక్కిఱ చక్షురాది కళాల్‌తెత్తాతిరుక్కై.		18) అవ్యక్తమైనదనగా - ఘట - పటాదులను గ్రహించునట్టి నేత్రాదులద్వారా గ్రహింపబడకుండుట.
19) అచిన్త్యమాక్కైయావతు - అచిత్తోడు సజాతీయ మెన్ఱు నినైక్క వొణ్ణా తిరుక్కై.		19) అచింత్యమైనదనగా - అచిత్తుతో సజాతీయమైనదని తలంచుటకు కూడ నవకాశము లేనిదై యుండుట.
20) నిరవయవమాక్కైయావతు - అవయవ సము దాయమన్ఱిక్కే యిరుక్కై.		20) నిరయవమైన దనగా - అవయవముల సముదాయ స్వరూపము గానిదై యుండుట.
21) నిర్వికారమాక్కైయావతు - అచిత్తుప్పోలే వికరిక్కై యన్ఱిక్కే యొరుపడి ప్పట్టిరుక్కై.		21) నిర్వికారమైన దనగా - అచిత్తువలె వికారము లేకుండగ ఒకేవిధముగ నుండుట.
22) ఇప్పడి యిరుక్కైయాలే శస్త్రమ్, అగ్ని, జలమ్, వాతమ్, ఆతపమ్ తొడక్క మానవత్తాల్ ఛేదిత్తల్, దహిత్తల్, ననైత్తల్, శోషిప్పిత్తల్, శెయ్‌కైక్కు యోగ్యమా యిరుక్కుమ్.		22) ఇట్లుండుటవలన శస్త్రము, అగ్ని, జలము, వాయువు, ఎండ మున్నగు వానిచే ఛేదించుట, దహించుట, తడుపుట, ఎండింపజేయుట మున్నగు వాటిని జేయుటకు అవకాశము లేనిదై యుండును.
23) ఆర్హతరాత్మావై దేహపరిమాణన్, ఎన్నార్ కళ్.		23) బౌద్ధులు ఆత్మను దేహమంత పరిమాణము గలదనిరి.
24) అతు శ్రుతివిరుద్ధమ్.		24) అటులనుట శ్రుతివిరుద్ధము.
25) అనేక దేహఙ్గళై పరిగ్రహిక్కిఱ యోగికళ్ స్వరూపత్తుక్కు శైథిల్యమ్ వరుమ్		25) అనేక దేహములను పరిగ్రహించునట్టి యోగులయొక్క స్వరూపమునకు శైథిల్యము సంభవించును.
26) జ్ఞానాశ్రయమాక్కై యావతు, జ్ఞానత్తుక్కిరు ప్పిడమా యిరుక్కై.		26) జ్ఞానాశ్రయమైనదనగా - జ్ఞానముండుటకు స్థానభూతమై యుండుట.

చిత్రకరణము

ద్రావిడము	ఆంధ్రము
27) ఆత్మా జ్ఞానత్తుక్కిరుప్పిడ మన్నిక్కే జ్ఞానమాత్రమాకిల్.	27) ఆత్మ జ్ఞానముండుటకు స్థానభూత మైనదిగ గాకుండగ కేవలము జ్ఞాన స్వరూపము మాత్రమే అయినచో.
28) 'నానఱివు' ఎన్ను శొల్లవేణ్డువ్, "నానఱియానిన్ఱేనె"న్నక్కూడాతు.	28) 'నేను తెలివిని' అని యనవలెను కాని 'నేను తెలుసుకొను చున్నాను' అని యనుట సంభవించదు.
29) జ్ఞాతా వెన్నపోతే, కర్తా భోక్తా వెన్నుమిడమ్ శొల్లిత్తాయిత్తు.	29) ఇది జ్ఞాత అని తెలిసినపుడే కర్తయు, భోక్తయు అగుచున్నదను విషయము తెలిపినటులాయెను.
30) కర్తృత్వ భోక్తృత్వఙ్గళ్ జ్ఞానావస్థా విశేషఙ్గళాకైయాలే.	30) కర్తృత్వ - భోక్తృత్వములు జ్ఞానము యొక్క అవస్థావిశేషములే కదా.
31) శిలర్ గుణఙ్గళుక్కే కర్తృత్వముళ్ళదు, ఆత్మావుక్కిల్లైయెన్ఱార్గళ్.	31) కొందరు 'గుణములకే కర్తృత్వము గలదు గాని ఆత్మకు లేదు' అని యనిరి.
32) అప్పోదివనుక్కు శాస్త్రవశ్యతైయుమ్ భోక్తృత్వముమ్ కులైయుమ్.	32) అటులననినచో శాస్త్రమునకు వశుడై యుండుటయు, భోక్తయై యుండు టయు తటస్థించదు.
33) సాంసారిక ప్రవృత్తిగళిల్ కర్తృత్వమ్ స్వరూప ప్రయుక్తమన్ఱు.	33) సాంసారిక ప్రవృత్తులలో కర్తృత్వము స్వరూపప్రయుక్తమైనదికాదు.
34) గుణసంసర్గ కృతమ్.	34) గుణముల సంబంధము వలన తటస్థించును.
35) కర్తృత్వన్దా నీశ్వరాధీనమ్.	35) కర్తృత్వము ఈశ్వరుని కధీనమైనది.
36) జ్ఞానాశ్రయమాగిల్ శాస్త్రఙ్గళిలే యివనై జ్ఞానమెన్ఱు శొల్లువానెన్నెన్నిల్.	36) ఆత్మ జ్ఞానమున కాశ్రయమైన దగుచో శాస్త్రములలో దీనిని "జ్ఞానము" అని అందురేల అనగ -
37) జ్ఞానత్తైయొఴియవుమ్ తన్నైయఱిగై యాలుమ్, జ్ఞానమ్ సారభూత గుణ	37) జ్ఞాననిరపేక్షముగా తనను తెలుసు కొన కలిగి యుండుట వలనను,

ద్రావిడము	చిత్రీకరణము	ఆంధ్రము
మాయ్ నిరూపకధర్మమా గైయాలుమ్ శొల్లిత్తు.		జ్ఞానము దీని యొక్క సారభూతమైన గుణమై, నిరూపక ధర్మమై యుండుట వలనను అటుల చెప్ప బడినది.
38) నియామ్యమాగై యావదు - ఈశ్వర బుద్ధ్యధీన మాగ ఎల్లా వ్యాపారఙ్గళు ముణ్డామ్బడి యిరుక్కై.		38) నియామ్యమైనదనగా - ఈశ్వరుని యొక్క సంకల్పమునకు లోబడి తన సమస్త వ్యాపారములను గలిగి యుండుట.
39) ధార్యమాగైయావదు అవనుడైయ స్వరూపసఙ్కల్పఙ్గళై యొళిన్దపోదు తన్ సత్తైయిల్లైయామ్బడి యిరుక్కై.		39) ధార్యమైన దనగా - ఈశ్వరుని యొక్క స్వరూప సంకల్పములు లేనపుడు తన యొక్క ఉనికియే యుండకుండుట.
40) శేషమాగైయావదు - చన్దన కుసుమ తామ్బూలాదిగళై ప్పోలే అవనుక్కిష్ట వినియోగార్హమాయిరుక్కై.		40) శేషభూతమైనదనగా - చందనము పుష్పములు - తాంబూలములు ఇత్యాదుల వలె ఈశ్వరునికిష్ట వినియోగార్హమై యుండుట.
41) ఇదుదాన్ గృహక్షేత్ర పుత్ర కళత్రాది గళై ప్పోలే పృథక్సిద్ధ్యాది గళుక్కు యోగ్యమామ్బడి యిరుక్కైయన్రిక్కే శరీరమ్బోలే అవత్తుక్కు అయోగ్యమా యిరుక్కై.		41) ఆత్మ, గృహ - క్షేత్ర - పుత్ర - కళత్రాదుల వలె ప్రత్యేకము వేరుగా యుండుట కనువైనదిగ గాకుండగ, శరీరమువలె వాటికి అననుగుణమై యుండుట. (అనగ ఈశ్వరునికి శరీరమై పృథక్ స్థితి లేకుండుట యని యర్థము.)
42) ఆత్మస్వరూపన్దాన్ బద్ధముక్త నిత్య రూపేణ మూన్రుపడిప్పట్టిరుక్కుమ్.		42) ఆత్మ స్వరూపము బద్ధులు - ముక్తులు - నిత్యులు అని మూడు విధములుగ నుండును.
43) బద్ధరెన్గిఱదు సంసారిగళై.		43) సంసారులను బద్ధులందురు.

ద్రావిడము	ఆంధ్రము
44) ముక్తరెన్గిఱదు సంసారసమ్బన్ధమత్త వరగళ్.	44) సంసార సంబంధము నశించిన వారలను ముక్తులందురు.
45) నిత్యరెన్‌గిఱదు ఒరునాళుమ్ సంసరి యాద శేషశేషాశనాదిగళ్.	45) ఏనాడు గూడ సంసార సంబంధ మెంత మాత్రము లేనట్టి అనంత - గరుడ - విష్వక్సేనాదులను నిత్యు లందురు.
46) జలత్తుక్కు అగ్ని సంసృష్ట స్థాలీసం సర్గత్తాలే ఔష్ణ్యశబ్దాది గళుణ్డాగిఱా ప్పోలే, ఆత్మావుక్కు మచిత్సమ్బన్ధ త్తాలే అవిద్యాకర్మ వాసనారుచి గళుణ్డా గిన్ఱన.	46) జలమునకు, అగ్నిస్పర్శగల పాత్రతో సంబంధముచే ఔష్ణ్యము - శబ్దము మున్నగునవి కలుగునటులనే ఆత్మకు అచిత్తు యొక్క సంబంధముచే అవిద్య - కర్మ - వాసన - రుచులు కలుగుచున్నవి.
47) అచిత్తుక్క ళ్రి న్దవాఱే అవిద్యాదిగళ్ కళ్రి యుమెన్బర్‌కళ్.	47) అచిత్తుతో సంబంధము పోయిన వెంటనే అవిద్యాదులు పోవునందురు.
48) ఇమ్మూన్ఱుమ్ తనిత్తనియే అనన్తమా యిరుక్కుమ్.	48) ఈ మూడును ప్రత్యేక ప్రత్యేకముగ అనంతములై యుండును.
49) శిలర్-ఆత్మభేదమిల్లై, ఏకాత్మావే యుళ్ళ దెన్బార్‌గళ్.	49) కొందరు ఆత్మలనేకములు కావు ఆత్మ ఒకటి మాత్రమే యున్నదని యందురు.
50) అన్దపక్షత్తిల్ ఒరువన్ సుఖిక్కిఱకాల త్తిలే వేఱేయొరువన్ దుఃఖిక్క క్కూడాదు.	50) అటులనగు పక్షమున - ఒకడు సుఖించు సమయములో మరొకడు దుఃఖమును జెందకూడదు.
51) అదు దేహభేదత్తాలే యెన్నిల్.	51) అది దేహభేదము వలన తటస్థించు ననినచో.
52) సౌభరిశరీర త్తిలుమదు కాణవేణుమ్.	52) 'సౌభరి' అనే మహర్షి శరీరము లందును అట్టిది గనుపించవలసి యుండును.

ద్రావిడము	ఆంధ్రము
53) ఒరువన్ సంసరిక్కైయుమ్ ఒరువన్ ముక్త నాగైయుమ్ ఒరువన్ శిష్యనాగైయుమ్ ఒరువనాచార్య నాకైయుమ్ కూడాదు.	53) ఒకడు సంసారియై యుండుటయు, మరియొకడు ముక్తుడగుటయు, ఒకడు శిష్యుడగుటయు - మరియొకడు ఆచార్యుడగుటయు తటస్థించజాలదు.
54) విషమసృష్టియుమ్ కూడాదు.	54) హెచ్చుతగ్గులుగల విషమసృష్టియు సంభవించ యుండదు.
55) ఆత్మభేదమ్ శొల్లుగిఱ శ్రుతియోడుమ్ విరోధిక్కుమ్.	55) ఆత్మలు భిన్నములని తెలువు శ్రుతితో విరోధము తటస్థించును.
56) శ్రుతి ఔపాధికభేదత్తై చ్చొల్లుగిఱదెన్న వొణ్ణాదు.	56) శ్రుతి ఉపాధి వలన కలుగు భేదమును తెలుపుచున్నదన తగదు.
57) మోక్షదశైయిలుమ్ భేదముణ్డాకైయాలే.	57) మోక్షదశలో గూడ ఆత్మలు భిన్నములయ్యే యుండునుగాన.
58) అప్పోదు దేవమనుష్యాది భేదముమ్ కామక్రోధాది భేదముమ్ కழிన్దు ఆత్మాక్కళ్ స్వరూప మత్యన్తమ్ సమమాయ్ ఒరువడి యాలుమ్ భేదమ్ శొల్లవొణ్ణాదపడి యిరున్దదేయాగిలుమ్.	58) మోక్షదశలో దేవ - మనుష్యాది భేదమున్ను, కామ - క్రోధాది భేదమున్ను నశించి ఆత్మల యొక్క స్వరూపము పూర్తిగ సమముగ ఒకేవిధముగ నుండి ఏవిధముగను కూడ భేదమును తెలుపశక్యము గానిదై యుండును, అయినను,
59) పరిమాణముమ్ ఎడైయుమ్ ఆకారము మొత్తిరుక్కిఱ పొఱ్కుడఙ్గళ్ రత్నఙ్గళ్ వ్రీహిగళ్ తొడక్కమాన వస్తుక్కు భేద ముణ్డాగిఱాప్పోలే స్వరూప భేదముమ్ సిద్ధమ్.	59) పరిణామము, తూనిక, ఆకారము సమముగ ఒకేవిధముగ నుండునట్టి బంగార కలశములు, రత్నములు, ధాన్యములు మున్నగు వానికి తమలో పరస్పర భేదముండునటులనే, ఆత్మలకును స్వరూప భేదము సిద్ధమైన దగుచున్నది.

చిత్రకరణము

ద్రావిడము	ఆంధ్రము
60) ఆక్కైయాలాత్మ భేదమ్ కొళ్ళవేణుమ్.	60) గాన ఆత్మలు భిన్నములని గ్రహించ వలయును.
61) ఇప్పోదివర్గళుక్కు లక్షణమ్ - శేషత్వత్తోడేకూడిన జ్ఞాతృత్వమ్.	61) ఇప్పుడు ఆత్మల యొక్క లక్షణమేమనగా - శేషత్వముతో గూడిన జ్ఞాతృత్వము.
62) ఇవర్గళుడైయ జ్ఞానన్దాన్ స్వరూపమ్పోలే నిత్య ద్రవ్యమాయ్ అజడమాయ్ ఆనన్దరూపమా యిరుక్కుమ్.	62) వీని జ్ఞానము, వీని స్వరూపమువలెనే నిత్యద్రవ్యమై, అజడమై, ఆనందరూపమై యుండును.
63) ఆనాల్, జ్ఞానత్తుక్కుమ్ స్వరూపత్తుక్కుమ్ వాశియెన్నెన్నిల్.	63) అయినచో జ్ఞానమునకును, స్వరూపమునకును భేదమేమియన్నచో -
64) స్వరూపమ్ ధర్మియాయ్ సఙ్కోచవికాసఙ్గళుక్కు అయోగ్యమాయ్ తన్నైయొఴిన్దవత్తై ప్రకాశిప్పియామలే తనక్కుత్తాన్ ప్రకాశిక్కక్కడవదాయ్ అణువా యిరుక్కుమ్. జ్ఞానమ్ ధర్మమాయ్ సఙ్కోచ వికాసఙ్గళుక్కు యోగ్యమాయ్ తన్నైయొఴిన్దవత్తై ప్రకాశిప్పిక్కక్కడవదాయ్ తనక్కుత్తాన్ ప్రకాశియాదే ఆత్మావుక్కు ప్రకాశిక్కక్కడవదాయ్ విభువా యిరుక్కుమ్.	64) స్వరూపము - ధర్మియై సంకోచవికాసములు లేనిదై, తనకంటె నితరములైన వాటిని ప్రకాశింపజేయుజాలనిదై, తనకు తాను ప్రకాశించగలదై, అణువై యుండును, జ్ఞానము ధర్మమై, సంకోచవికాసములకు తగినదై, తనకంటె భిన్నమైన వాటిని ప్రకాశింపజేయగలదై, తనకు తాను ప్రకాశింపక ఆత్మకు ప్రకాశించగలదై, విభువై యుండును.
65) అదిల్ శిలరుడైయ జ్ఞానమ్ ఎప్పోదుమ్ విభువాయిరుక్కుమ్, శిలరుడైయ జ్ఞానమ్ ఎప్పోదుమ్ అవిభువా యిరుక్కుమ్, శిలరుడైయ జ్ఞానమ్ ఒరుక్కాల్ విభువాయ్ ఒరుక్కాల్ అవిభువా యిరుక్కుమ్.	65) అందు, కొంతమందియొక్క జ్ఞానము ఎపుడునుకూడ విభువై యుండును - కొందరి జ్ఞానము ఎపుడును అవిభువై యుండును, కొందరి జ్ఞానము ఒకప్పుడు విభువై, మరొకప్పుడు అవిభువై యుండును.

ద్రావిడము	ఆంధ్రము
66) జ్ఞానమ్ నిత్యమాగిల్ 'ఎనక్కు జ్ఞానమ్ పిఱన్దదునశిత్తదు' ఎన్గిఱపడి యెన్నెన్నిల్.	66) జ్ఞానము నిత్యమైనదగుచో "నాకు జ్ఞానము కలిగినది - నశించినది" అనియనుట ఎటులననగ -
67) ఇన్ద్రియ ద్వారా ప్రసరిత్తు విషయజ్గళై గ్రహిప్పదుమ్ మీళువదుమాకైయాలే అప్పడి శొల్లక్కుఱైయిల్లై.	67) ఇంద్రియముల ద్వారా ప్రసరించి విషయములను గ్రహించుట. మరలిపోవుట అను దానినిబట్టి అటులనుటలో అభ్యంతర మేమియు లేదు.
68) ఇదుతాన్ ఏకమా యిరుక్కచ్చెయ్దే నానావాయ్ త్తోత్తుగిఱదు ప్రసరణ భేదత్తాలే.	68) ఇది ఒకటేయై యున్నను, అనేకములుగ తోచునది ప్రసరణమందలి భేదముల వలన.
69) ద్రవ్యమానపడి యెన్నెన్నిల్.	69) ద్రవ్యమెటుల నగుచున్నదనగ -
70) క్రియాగుణజ్గళుక్కాశ్రయమాయ్ అజడమాయిరుక్కైయాలే ద్రవ్యమాగక్కడవదు.	70) క్రియా - గుణములకు ఆశ్రయమైనదై, అజడమైనదై యుండుట వలన ద్రవ్యమగు చున్నది.
71) అజడమాగిల్ సుషుప్తిమూర్ఛాదిగళిల్ తోత్తవేణ్డావో వెన్నిల్.	71) అజడమైనచో సుషుప్తి - మూర్ఛాది అవస్థలలో కనుపించవలదా యనినచో
72) ప్రసరణమిల్లామైయాలే తోత్తాదు.	72) ప్రసరణము లేకుండుటచే కనుపించదు.
73) ఆనన్దరూపమాకై యావదు - జ్ఞానమ్ ప్రకాశిక్కుమ్బోదు అనుకూలమాయిరుక్కై.	73) ఆనందరూపమైనదనగా - జ్ఞానము ప్రకాశించునపుడు అనుకూలమైనదై యుండుట.
74) విషశస్త్రాదిగళై క్కాట్టుమ్బోదు ప్రతికూలమా యిరుక్కైక్కడి దేహాత్మ భ్రమాదిగళ్.	74) విషము - శస్త్రము మున్నగు వాటిని జూపించునపుడు ప్రతికూలమై యుండుటకు కారణము దేహమే - ఆత్మ యనుభ్రమాదులు.

ద్రావిడము	ఆంధ్రము
75) ఈశ్వరాత్మకమాకైయాలే యెల్లా పదార్థఙ్గళుక్కు మానుకూల్యమే స్వభావమ్, ప్రాతికూల్యమ్ వన్దేఱి.	75) ఈశ్వరుని తనకు ఆత్మగా గలదై యుండుటచే అన్ని పదార్థములకును అనుకూలమైయుండుటే స్వభావము ప్రతికూలమైయుండుట ఆరోపితము
76) మత్తై యానుకూల్యమ్ స్వాభావికమాగిల్ ఒరువనుక్కొరుక్కాలో రిడత్తిలే అనుకూలఙ్గళాన చన్దన - కుసుమాదిగళ్ దేశాన్తరే కాలాన్తరే ఇవన్ తనక్కుమ్, అద్దేశత్తిలే అక్కాలత్తిలే వేఱెయొరువనుక్కుమ్ ప్రతికూలఙ్గళాగక్కూడాదు.	76) మిగిలిన యానుకూల్యములు స్వాభావిక మనినచో ఒకనికి ఒక కాలములో ఒక స్థలమున అనుకూలములైన చందన-కుసుమాదులు దేశాంతరమున, కాలాంతరమున వానికేగాని, లేక ఆ దేశముననే, ఆ కాలముననే మరియొకనికి గాని ప్రతికూలములు కాగూడదు.
చిత్రకరణమ్ ముత్తిత్తు పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణమ్ జీయర్ తిరువడిగళే శరణమ్	చిత్రకరణము ముగిసినది పిళ్ళైలోకాచార్యర్ తిరువడిగళే శరణము

ద్రావిడము	అచిత్ప్రకరణము	ఆంధ్రము
77) అచిత్తు జ్ఞానశూన్యమాయ్ వికారాస్పద మాయిరుక్కుమ్.		77) అచిత్తు జ్ఞానశూన్యమైనదై, వికారాస్పదమైనదై యుండును.
78) ఇదు శుద్ధసత్త్వ మెన్నుమ్ మిశ్ర సత్త్వ మెన్నుమ్ సత్త్వశూన్య మెన్నుమ్ త్రివిధమ్.		78) ఇది శుద్ధసత్త్వమును - మిశ్రసత్త్వము - సత్త్వశూన్యము అని మూడు విధములుగ నుండును.
79) ఇదిల్ శుద్ధ సత్త్వమావదు - రజస్తమస్సుక్కళ్ కలశాదే కేవల సత్త్వమాయ్ నిత్యమాయ్ జ్ఞానానన్ద జనకమాయ్ కర్మత్తాలన్ఱిక్కే కేవల భగవదిచ్ఛైయాలే విమాన గోపుర మణ్డప ప్రాసాదాది రూపేణ పరిణమిక్కక్కడవదాయ్ నిరవధిక తేజో రూపమాయ్ నిత్యముక్తరాలు మీశ్వరనాలుమ్ పరిచ్ఛేదిక్కవరిదాయ్ అత్యద్భుతమాయిరుప్పదొన్ఱు.		79) ఇందు శుద్ధసత్త్వమనగా - రజస్తమస్సుల కలుపు లేకుండగ కేవలము సత్త్వరూపమై నిత్యమై జ్ఞానానంద జనకమై కర్మ వలన గాకుండగ కేవలము భగవదిచ్ఛ వలననే విమాన- గోపుర - మండవ - భవనాది రూపములుగ పరిణమించజాలినదై నిరవధిక తేజోరూపమై నిత్య - ముక్తులచే గాని ఈశ్వరునిచేగాని పరిచ్ఛేదించుటకు శక్యముగానిదై అత్యద్భుతమై యుండునట్టిది.
80) ఇత్తైశిలర్ జడమెన్బార్గళ్ శిలర్ అజడమెన్బార్గళ్.		80) దీనిని కొందరు జడమనిరి, కొందరు అజడమనిరి.
81) అజడమానపోదు నిత్యర్క్కుమ్ ముక్తర్క్కుమ్ ఈశ్వరనుక్కుమ్ జ్ఞానత్తై యొళ్రియవుమ్ తోత్తుమ్.		81) అజడమైనపుడు నిత్యులకును, ముక్తులకును, ఈశ్వరునికిని జ్ఞాననహాయము లేకుండగనే భాసించును.
82) సంసారిగళుక్కుత్తోత్తాదు.		82) సంసాలకు భాసించదు.
83) ఆత్మావిలుమ్ జ్ఞానత్తిలుమ్ భిన్నమాన పడియెన్నెన్నిల్.		83) ఆత్మ కంటెను, జ్ఞానము కంటెను భిన్నమెటుల నైనదనగా -
84) నానెన్ఱు తోత్తామైయాలుమ్,		84) 'నేను' అని భాసించక పోవుటవలన,

అచిత్ప్రకరణము

ద్రావిడము	ఆంధ్రము
శరీరఙ్గళాయ్ పరిణమిక్కైయాలుమ్ విషయఙ్గళైయొఴియవుమ్ తానే తోత్తుగై యాలుమ్ శబ్దస్పర్శా దిగళ్ ఉణ్డాగైయాలుమ్ భిన్నమాగ క్కడవదు.	శరీరములై పరిణమించుట వలనను, విషయములు లేకుండగ స్వయము గనే భాసించుట వలనను, శబ్ద స్పర్శాదులు కలిగియుండుట వలనను వేరైనదని యనవచ్చును.
85) మిశ్రసత్త్వమావదు - సత్త్వరజస్తమస్సుక్కళ్ మూన్డుమ్ కూడి బద్ధచేతనరుడైయ జ్ఞానానన్దఙ్గళుక్కు తిరోధాయకమాయ్, విపరీత జ్ఞానజనకమాయ్, నిత్యమాయ్, ఈశ్వరనుక్కు క్రీడాపరికరమాయ్, ప్రదేశ భేదత్తాలుమ్ కాలభేదత్తాలుమ్ సదృశమాయుమ్ విసదృశమాయు మిరుక్కుమ్ వికారఙ్గళై యుణ్డాక్క క్కడవదాయ్, ప్రకృతి అవిద్యై మాయై యెన్గిఱ పేర్ గళైయుడైత్తా యిరుక్కు మచిద్వి శేషమ్.	85) మిశ్రసత్త్వమనగా - సత్త్వ - రజ - స్తమస్సులు మూడింటితోను కూడుకున్నదై బద్ధచేతనుల యొక్క జ్ఞానానందములకు తిరోధాయకమై విపరీజ్ఞానజనకమై, నిత్యమై ఈశ్వరునికి క్రీడాపరికరమై, ప్రదేశ భేదము చేతను కాలభేదముచేతను సదృశమైనట్టియు, విసదృశమైనట్టియు, వికారములను కలిగింప జాలినదై ప్రకృతియనియు - అవిద్యయనియు - మాయ అనియు నామములను కలిగియున్న అచిద్విశేషము.
86) ప్రకృతి యెన్గిఱదు - వికారఙ్గళై ప్పిఱప్పిక్కైయాలే, అవిద్యై యెన్గిఱదు జ్ఞాన విరోధియాగైయాలే, మాయై యెన్గిఱదు - విచిత్రసృష్టియై ప్పణ్ణుగైయాలే.	86) వికారములను జనింపజేయునదగుటవలన ప్రకృతి యనబడుచున్నది. జ్ఞానవిరోధి యగుటవలన అవిద్య యనబడుచున్నది. విచిత్రమైన సృష్టిని జేయుటవలన మాయ యనబడుచున్నది.
87) ఇదుతాన్ "పొంగుఐమ్బులనుమ్, పొఱియైన్దుమ్, కరుమేన్దిరియమ్, వైమ్బూదమ్ ఇఙ్గివ్వుయిరేయ్ పిరకిరుది, మానాఙ్గార మనఙ్గళ్"	87) ఇది "పొంగైంబులనుం పొఱియైందుం కరుమేందిరియ వైంబూదం ఇంగివ్వుయిరేయ్ పిరకిరుది మానాంగార మనంగళ్"

ద్రావిడము	అచిత్ప్రకరణము	ఆంధ్రము

ఎన్ఱిఅపడియే ఇరువత్తి నాలుతత్త్వమా యిరుక్కుమ్.

88) ఇదిల్ ప్రథమతత్త్వమ్ ప్రకృతి.

89) ఇదు అవిభక్తతమస్సెన్ఱుమ్, విభక్త తమస్సెన్ఱుమ్, అక్షరమెన్ఱుమ్ శిల అవస్థైగళై యుడైత్తా యిరుక్కుమ్.

90) ఇదిల్ నిన్ఱుమ్ గుణవైషమ్యత్తాలే మహదాదివికారఙ్గళ్ పిఱక్కుమ్.

91) గుణఙ్గళాగిఱన సత్త్వరజస్తమస్సుక్కళ్.

92) ఇవై ప్రకృతిక్కు స్వరూపానుబన్ధి గళాన స్వభావఙ్గళాయ్ ప్రకృత్య వస్థైయిల్ అనుద్భూతఙ్గళాయ్ వికారదశైయిల్ ఉద్భూతఙ్గళా యిరుక్కుమ్.

93) సత్త్వమ్ జ్ఞానసుఖఙ్గళైయుమ్ ఉభయ సఙ్గత్తైయుమ్ పిఱప్పిక్కుమ్.

94) రజస్సు రాగతృష్ణా సఙ్గఙ్గళైయుమ్ కర్మ సఙ్గత్తైయుమ్ పిఱప్పిక్కుమ్.

95) తమస్సు విపరీతజ్ఞానత్తైయుమ్ అనవధానత్తైయుమ్ ఆలస్యత్తైయుమ్ నిద్రైయైయుమ్ పిఱప్పిక్కుమ్.

(పంచతన్మాత్రలు పంచజ్ఞానేంద్రియములు పంచమహాభూతములు ప్రకృతి, బుద్ధి, అహంకార, మనస్సులు) అనునటుల ఇరువది నాలుగు తత్త్వములుగనుండును.

88) ఇందు మొదటితత్త్వము ప్రకృతి.

89) ఇది అవిభక్త తమస్సనియు, విభక్త తమస్సనియు, అక్షరమనియు కొన్ని యవస్థలను గలదై యుండును.

90) దీనినుండి గుణవైషమ్యము వలన మహదాది వికారములు జనించును.

91) గుణములనగా సత్వ - రజ - స్తమస్సులు.

92) ఇవి ప్రకృతికి స్వరూపానుబంధములైన స్వభావములై, ప్రకృతి యవస్థయందు అనుద్భూతములై వికారదశయందు ఉద్భూతములై యుండును.

93) సత్త్వము - జ్ఞానమును, సుఖమును ఈ రెండింటితో సంగమమును కలిగింప జేయును.

94) రజస్సు రాగము - తృష్ణ వీనితో సంగమమును కర్మతో సంగమమును కలిగింపజేయును.

95) తమస్సు - విపరీతజ్ఞానమును, ప్రమాదమును (పరాకును) ఆలస్యమును (అలసత్వమును), నిద్రను కలిగింప జేయును.

అచిత్ప్రకరణము

ద్రావిడము	ఆంధ్రము
96) ఇవై సమజ్గళానపోదు వికారజ్గళ్ నమజ్గళు మాయ్ అస్పష్టజ్గళు మాయిరుక్కుమ్, విషమజ్గళానపోదు వికారజ్గళ్ విషమజ్గళు మాయ్ స్పష్టజ్గళు మాయిరుక్కుమ్.	96) ఈ గుణములు సమముగా నున్నపుడు వికారములు సమములై అస్పష్టములై యుండును. ఇవి విషమములై యున్నపుడు వికారములు విషమములై స్పష్టములై యుండును.
97) విషమ వికారజ్గళిల్ ప్రథమ వికారమ్ మహాన్.	97) విషమ వికారములలో మొదటి వికారము మహత్తత్త్వము.
98) ఇదు సాత్వికమ్, రాజసమ్, తామస మెన్ఱు త్రివిధమాయ్ అధ్యవసాయ జనకమా యిరుక్కుమ్.	98) ఇది సాత్వికము - రాజసము - తామసము అని మూడు విధములై అధ్యవసాయమును జనింప జేయునదై యుండును.
99) ఇదిల్‌నిన్ఱుమ్ వైకారికమ్, తైజసమ్, భూతాదియెన్ఱు, త్రివిధమాన అహఙ్కారమ్ పిఱక్కుమ్.	99) దీనినుండి వైకారికము, తైజసము, భూతాది అను మూడువిధములైన అహంకారములు జనించును.
100) అహఙ్కార మభిమాన హేతువా యిరుక్కుమ్.	100) అహంకారము అభిమానమునకు హేతువై యుండును.
101) ఇదిల్ వైకారికత్తిల్ నిన్ఱుమ్ శ్రోత్రత్వ క్చక్షుర్జిహ్వా ఘ్రాణజ్గళెన్గిఱ జ్ఞానేంద్రియ జ్గళైన్ఱుమ్, వాక్పాణిపాదపాయూపస్థజ్గ ళెన్గిఱ కర్మేన్ద్రియజ్గళైన్ఱుమ్, మనస్సు మాగిఱ పదినో రిన్ద్రియజ్గళుమ్ పిఱక్కుమ్.	101) ఇందు వైకారికాహంకారమును శ్రోత్ర త్వక్ - చక్షు - ర్జిహ్వా ఘ్రాణములను జ్ఞానేంద్రియము లైదును, వాక్ - పాణి - పాదపాయు - ఉపస్థములను కర్మేంద్రియము లైదును, మనస్సును మొత్తము పదునొకండు ఇంద్రియములును జనించును.
102) భూతాదియిల్ నిన్ఱుమ్ శబ్దతన్మాత్రై పిఱక్కుమ్. ఇదిల్ నిన్ఱుమ్ ఆకాశ	102) భూతాద్యహంకారమునుండి శబ్ద తన్మాత్ర జనించును. దీనినుండి

ద్రావిడము	ఆంధ్రము
అచిత్ప్రకరణము	
ముమ్ స్పర్శ తన్మాత్రైయుమ్ పిఱక్కుమ్, ఇదిల్ నిన్ఱుమ్ వాయువుమ్ రూపతన్మా త్రైయుమ్ పిఱక్కుమ్, ఇదిల్ నిన్ఱుమ్ తేజస్సుమ్ రస తన్మాత్రైయుమ్ పిఱక్కుమ్, ఇదిల్ నిన్ఱుమ్ అప్పుమ్ గన్ధతన్మాత్రైయుమ్ పిఱక్కుమ్ ఇదిల్ నిన్ఱుమ్ పృథివి పిఱక్కుమ్.	ఆకాశమున్ను, స్పర్శ తన్మాత్రయున్ను జనించును. దీనినుండి వాయువున్ను, రూపతన్మాత్రయున్ను జనించును. దీనినుండి తేజస్సున్ను, రస తన్మాత్రయున్ను జనించును. దీని నుండి జలమున్ను గంధ తన్మాత్రయున్ను జనించును. దీని నుండి పృథివి జనించును.
103) స్పర్శ తన్మాత్రై తుడక్కమాన నాలుతన్మాత్రైగళుమ్, ఆకాశమ్ తుడక్కమాననాలు భూతఙ్గళుక్కుమ్ కార్యమాయ్, వాయు తుడక్కమాన నాలుభూతఙ్గళుక్కు క్కారణమాయిరుక్కుమెన్ఱుమ్ శొల్లువర్కళ్.	103) స్పర్శతన్మాత్ర మొదలుగా గల నాలుగు తన్మాత్రలును, ఆకాశము మొదలుగాగల నాలుగు భూతములకు కార్యస్వరూపములై, వాయువు మొదలుగాగల నాలుగు భూతములకు కారణములై యుండుననియు తెలుపుదురు.
104) తన్మాత్రఙ్గళావన - భూతఙ్గళినుడైయ సూక్ష్మావస్థైకళ్.	104) తన్మాత్రలనగా భూతముల యొక్క సూక్ష్మావస్థలు.
105) మత్తైయిరణ్డహఙ్కారముమ్ స్వకార్యఙ్గళై ప్పిఱప్పిక్కుమ్పోదు రాజసాహఙ్కారమ్ సహకారియాయిరుక్కుమ్.	105) మిగిలిన రెండు అహంకారములును తమ కార్యములను కలిగించునపుడు రాజసాహంకారము వానికి సహకారియై యుండును.
106) సాత్త్వికాహఙ్కారమ్ శబ్ద, తన్మాత్రాది వఞ్చకత్తైయుమ్ అడైవే సహకారియాయ్ క్కొణ్డు శ్రోత్రాది జ్ఞానేన్ద్రియఙ్గళై న్తైయుమ్ సృష్టిక్కుమ్, తత్సహకృత మాయ్క్కొణ్డు వాగాది కర్మేన్ద్రియఙ్గళై న్తైయుమ్ సృష్టిక్కుమ్, ఇవత్తైయొక్కియత్తానే మనస్సై	106) సాత్త్వికాహంకారము శబ్ద, తన్మాత్రాది పంచకమును క్రమముగా సహకారిగ తీసుకొని శ్రోత్రాది జ్ఞానేంద్రియముల నైదింటిని సృజించును. వానిని సహకారులుగ దీసికొని వాగాది కర్మేంద్రియముల నైదింటిని సృజించును. వీనియొక్క సహకార

ద్రావిడము	అచిత్ప్రకరణము ఆంధ్రము
సృష్టిక్కు మెన్ను శొల్లువర్ గళ్.	మేమియు లేకుండగ స్వయముగనే మనన్పను సృజించును అని చెప్పుదురు.
107) శిలర్ ఇన్ద్రియజ్గళిలే శిలవత్తై భూత కార్య మెన్బార్గళ్.	107) కొందరు ఇంద్రియములలో కొన్నింటిని భూతకార్యములనిరి.
108) అదుశాస్త్ర విరుద్ధమ్.	108) అది శాస్త్ర విరుద్ధము.
109) భూతజ్గళ్ ఆప్యాయకజ్గళిత్తనై.	109) భూతములు ఆప్యాయకములు మాత్రమే.
